**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 204 | volume: 1, Issue:204 | శనివారం 21 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శితో ప్రధాని భేటీ



**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్‌తో కీలక భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధను సమగ్రంగా, అందరికీ అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి చేయాలనే అంశంపై చర్చించారు. ఈ ప్రక్రియలో ఐక్యరాజ్యసమితి నిర్మాణాత్మక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. భూమి మొత్తం మేలుకోసం కృత్రిమ మేధను వినియోగించే ప్రతి ప్రయత్నానికి భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధాని పునరుద్ఘాటించారు. సాంకేతిక అభివృద్ధి సమాన అవకాశాలు కల్పించేలా ఉండాలని, అభివృద్ధి చెందుతున్న దేశాలకు కూడా ప్రయోజనం చేకూరాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఐక్యరాజ్యసమితి సంస్కరణలపై కూడా ఇరువురు నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలకు అధిక స్వరాన్ని కల్పించాల్సిన అవసరంపై చర్చించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా ఐక్యరాజ్యసమితి వ్యవస్థ మారాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ భేటీ అంతర్జాతీయ వేదికపై భారత్ సాంకేతిక దార్శనికతను ప్రతిపాదించడంలో మరో ముఖ్య అడుగుగా భావిస్తున్నారు. కృత్రిమ మేధ వినియోగంలో సమగ్రత, సమానత్వం, ప్రపంచ మేలుకోసం సహకారం అవసరమని ఇరువురు నాయకులు స్పష్టం చేసినట్లు సమాచారం.

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీ కోర్టుకు హాజరు



**సుల్తాన్‌పూర్:** లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పరువు నష్టం కేసు విచారణలో భాగంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్ న్యాయస్థానానికి హాజరయ్యారు. గతంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ పరువు నష్టం దావా దాఖలైంది. తన వాంగ్మూలాన్ని నమోదు చేయించేందుకు ఆయన న్యాయస్థానానికి ప్రత్యక్షంగా హాజరైనట్లు సమాచారం. ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరిన రాహుల్ గాంధీ నేరుగా సుల్తాన్‌పూర్ చేరుకుని విచారణకు హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అజయ్ రాయ్ మాట్లాడుతూ, కోర్టు విచారణ కోసం రాహుల్ గాంధీ సుల్తాన్‌పూర్ వచ్చినట్లు వెల్లడించారు. న్యాయస్థాన కార్యక్రమం ముగిసిన వెంటనే ఆయన తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ రాకను పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు సుల్తాన్‌పూర్ పట్టణంలో "సత్యమేవ జయతే" అని పేర్కొన్న పోస్టర్లను ఏర్పాటు చేశారు. కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సమయంలో అమిత్ షాపై రాహుల్ గాంధీ అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకుడు విజయ్ మిశ్రా పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు విచారణలో భాగంగా గతంలో కూడా రాహుల్ గాంధీ న్యాయస్థానానికి హాజరై తన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. తనపై రాజకీయ కుట్రలో భాగంగానే ఈ దావా దాఖలైందని ఆయన ఆరోపించారు. ఈ కేసులో ఆధారాలను సమర్పించాలని ఫిర్యాదుదారు విజయ్ మిశ్రాను న్యాయస్థానం ఆదేశించినట్లు సమాచారం. కేసు తదుపరి విచారణకు తేదీ నిర్ణయించనున్నారు. రాజకీయ వర్గాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది.

## ప్రసవ వేదనతో గర్భిణీ దారుణ నిర్ణయం



**డెస్క్:** 'అమ్మా' అనే పిలుపు కోసం ఓ మహిళ పడే తపన ఎంత గొప్పదో మరోసారి గుర్తు చేసిన దారుణ ఘటన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో చోటుచేసుకుంది. ఆసుపత్రికి తీసుకెళ్లే వారు లేక, ప్రసవ వేదనను తట్టుకోలేక ఓ గర్భిణీ తన పొత్తికడుపును కత్తితో కోసుకున్న సంఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. తీవ్రమైన నొప్పి, ఒంటరితనం కలిసి ఆమెను ఆవేదనతో కూడిన నిర్ణయానికి నెట్టాయని స్థానికులు చెబుతున్నారు. నంద్వాల్ గ్రామానికి చెందిన నంకై అనే మహిళ గత ఆరు నెలలుగా కష్టాల్లోనే జీవనం సాగిస్తోంది. అనారోగ్యంతో భర్త మృతి చెందడంతో ఆమె ఒంటరిగానే గర్భధారణ కాలాన్ని పూర్తి చేసింది. నెలలు నిండిన నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా ప్రసవ నొప్పులు మొదలయ్యాయి. సహాయం కోసం ఆమె పలుమార్లు కేకలు వేసినా ఎవరూ స్పందించలేదని గ్రామస్థులు తెలిపారు. నొప్పులు మరింత తీవ్రమవుతుండడంతో ఆ బాధను భరించలేక ఆమె వంటింట్లో ఉన్న కూరగాయల కత్తితో తన పొత్తికడుపును కోసుకుందని సమాచారం. ఆమె ఆర్తనాదాలు విన్న గ్రామస్థులు గాయం లోతుగా ఉండటంతో పాటు అధిక రక్తస్రావం జరిగిందని వైద్య వర్గాలు తెలిపాయి. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆమెను లక్నో నగరంలోని ఉన్నత వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం ఆమె ప్రాణాలతో పోరాడుతున్నట్లు సమాచారం. ఈ ఘటన గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల లోపంపై మరొకసారి ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై పైడి రాకేశ్ రెడ్డి ఘాటు స్పందన



**హైదరాబాద్:** మజ్లిస్ పార్టీ శాసన సభా పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ శాసన సభ్యుడు పైడి రాకేశ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. 'రెడ్డి', 'రావు' ఎవరైనా తమ వద్దకు రావాల్సిందేనని అక్బరుద్దీన్ వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు. హిందువుల పట్ల హీనంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజకీయ కారణాల వల్ల సమాజం కులాలుగా విడిపోయిందని, దాన్ని మజ్లిస్ పార్టీ చులకనగా తీసుకుందని పైడి రాకేశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. అయితే ఇప్పుడు ప్రజలు కులాలను మరిచిపోయి హిందువులుగా ఏకమవుతున్నారని అన్నారు. ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో హిందువులంతా ఐక్యమవుతున్నారని పేర్కొన్నారు. అక్బరుద్దీన్ హిందువులను పాములతో పోల్చిన వ్యాఖ్యలను ఖండిస్తూ, అలాంటి వ్యాఖ్యలు సమాజంలో విభేదాలను పెంచుతాయని అన్నారు. హిందువులు పాములైతే జనాభా పెరిగేదెలా అని ప్రశ్నించారు. అసలైన పాములు ఎవరో ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల్లో హిందువులపై దాడులు జరుగుతున్నాయన్న విషయాన్ని ప్రస్తావిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఒవైసీ సోదరులు ఎప్పుడూ హిందువులకు, హిందుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రెడ్డి అయినా, రావు అయినా తమ వద్దకు రావాల్సిందేనని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రులు తమ వద్దకు వస్తారని, తమ మద్దతు లేకుండా రాజకీయాలు సాధ్యం కాదని అన్నారు. తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి తమ పార్టీకే ఉందని చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి.

## యంగ్ ఇండియా సమగ్ర నివాస పాఠశాల పనులపై కలెక్టర్ సమీక్ష



**-నాణ్యత ప్రమాణాలపై కట్టుదిట్టమైన ఆదేశాలు...**
**-వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచన...**

**సంగారెడ్డి:** పుల్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా సమగ్ర నివాస పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల భవనాల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ప్రాజెక్టు కావడంతో ఏ విషయంలోనూ నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. నిర్మాణ సామగ్రి నాణ్యత, భద్రతా చర్యలు, సాంకేతిక ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పనులు నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని, ఎటువంటి ఆలస్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన సదుపాయాలు, వసతులు సమయానికి అందుబాటులో ఉండేలా సమన్వయం చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సమగ్ర నివాస పాఠశాలను నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిర్మాణ పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు.

## రఫేల్ ఒప్పందానికి మాక్రోన్ మద్దతు



**న్యూఢిల్లీ:** భారత్ ఫ్రాన్స్ రక్షణ సహకారంలో కీలక మలుపుగా నిలిచే రఫేల్ యుద్ధవిమానాల ఒప్పందానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రోన్ మద్దతు ప్రకటించారు. ఈ ఒప్పందంలో 'మేక్ ఇన్ ఇండియా' విధానాన్ని కేంద్రంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. భారత వాయుసేన కోసం మొత్తం 114 రఫేల్ యుద్ధవిమానాలను సమకూర్చే ప్రణాళిక రూపొందించబడింది. వీటిలో మెజారిటీ విమానాలను భారత్‌లోనే తయారు చేయనున్నారు. ప్రారంభ దశలో 12 నుంచి 18 విమానాలు నేరుగా సిద్ధంగా ఉన్న స్థితిలో సరఫరా చేయబడతాయి. మిగతా విమానాల తయారీ దశలవారీగా దేశీయ ఉత్పత్తి కేంద్రాల్లో జరుగుతుంది. ఈ యుద్ధవిమానాల్లో భారతీయ ఆయుధాలు, వ్యవస్థలను సమగ్రంగా అనుసంధానించనున్నారు. దేశీయ భాగస్వామ్యాన్ని ప్రారంభంలో సుమారు 30 శాతం వరకు ఉంచి, తదుపరి దశల్లో పెంచేలా ప్రణాళిక సిద్ధమైంది. భారత నౌకాదళం కోసం 26 రఫేల్-ఎం యుద్ధవిమానాలు కూడా విస్తృత ప్యాకేజీలో భాగంగా ఉన్నాయి. దీర్ఘకాలిక మరమ్మత్తు, నిర్వహణ సేవలు మరియు స్థానిక ఉత్పత్తి వ్యవస్థ ఏర్పాటుకు ఈ ఒప్పందం దోహదం చేయనుంది. భారత్□ఫ్రాన్స్ రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చేసే మూలస్తంభ ఒప్పందంగా ఇది నిలుస్తుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## తూపలి గామ జెడీహెచ్ఎస్‌లో సరస్వతి దేవికి పతేక పూజలు

**-పదవ తరగతి విదారులకు పరీక్ష పాడ్ పపిణీ...**
**-డిపూటీ సరచ్ అయినాల శీకాత్...**

**నిజామాబాద్ జిలా సిరికొడ( మన వార) ఫిబవరి 20** సిరికొడ మడల తూపలి గామములో జిలా పరిషత్ ఉనత పాఠశాలలో విదా దేవత సరసతి దేవికి గామ డిపూటి సరచ్ అయినాల శీకాత్ పతేక పూజలు నిరహిచారు. పదవ తరగతి పబిక్ పరీక్షలు సమీపిసున నేపథలో విదారులు విదలో రాణిచాలని ఆకాక్షిసూ ఈ కారకమాని నిరహిచారు.పూజల అనతర పదవ తరగతి చదువుతున విదారులకు పరీక్షల సమయలో ఉపయోగపడే విధగా పరీక్ష పాడ్‌ను ఆయన సయగా అదజేశారు. ఈ సదరగా డిపూటీ సరచ్ అయినాల శీకాత్ మాటాడుతూ విదారులు జీవితలో ఉనత సానాలను చేరుకోవాలటే విదే పధాన ఆయుధమని పేరొనారు. కషపడి చదివితే ఏ లక్షానైనా సాధిచవచని, గామానికి, తలిదడులకు, పాఠశాలకు మచి పేరు తీసుకురావాలని విదారులను పోతహిచారు.అలాగే పరీక్షలను భయపడకుడా ధైరగా రాయాలని, సమయపాలన పాటిచాలని, ఉపాధాయులు చెపిన సూచనలను తపకుడా పాటిచాలని సూచిచారు. ఈ కారకమలో సరచ్ జినుక రాజేదర్ వార్ సభులు గోవరన్ గౌడ్,రాజు విడీసీ చైరన్ లక్షణ్, లిగ, వినోద్ తూపలి యువత నరేష్, అజయ్, సనీ, సాకేత్, మహిపాల్,శేఖర్,మురళి మరియు ఉపాధాయ బద పాలొనారు.




## మాట తప్పేది లేదు మడమ తిప్పేది లేదంటున్న సర్పంచ్ రెడ్డి సంఘ సభ్యులు



**-ఇచ్చిన మాట ప్రకారం నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్...**

**(మన వార్త ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 20** :ఎల్లారెడ్డిపేట మండలం అల్మస్ పూర్ గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన సుంకపాక బాలనరసవ్వ చిన్న కుమార్తె జీవజలది వివాహం శనివారం జరుపుకోవాలని నిర్ణయించారు .ఇట్టి విషయాన్ని తెలుసుకున్న అల్మాస్పూర్ గ్రామ సర్పంచ్ నాగేల్లి వెంకట్ రెడ్డి ఇచ్చిన మాట తప్పేది లేదు మడమ తిప్పేది లేదు అంటున్నారు, ముందుగా ఇచ్చిన మాట ప్రకారంగా వధువు జీవజలధికి 5000 రూపాయల నగదును శుక్రవారం వారికి అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు అదే విధంగా ఆల్మోస్ట్ పూర్ గ్రామానికి చెందిన వుచ్చిడి సంతోష్ రెడ్డి S/O శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయల నగదు వూచ్చిడి సంతోష్ రెడ్డి S/O రాజిరెడ్డి 2100 రూపాయల నగదు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి 25 కేజీ ల రైస్ బ్యాగ్, నాగేల్లి రవీందర్ రెడ్డి 25 కేజీ ల రైస్ బ్యాగ్ మొత్తం కలిపి 12100 రూపాయలు 50 కేజీల రైస్ బ్యాగ్స్ ఇచ్చి సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు, ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు,

## బాలున్ని కొట్టిన అంగన్వాడి టీచర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు



**(మన వార్త ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 20** :ఎల్లా రెడ్డి పేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి విద్వాంస్ ( 3 సంవత్సరాలు ) అనే విద్యార్థిని ని అను అతన్ని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ సల్వాజీ రాణి అకారణంగా కొట్టగా ఎల్లారెడ్డిపేట ఎస్ఐ కే. రాహుల్ రెడ్డి కేసు నమోదు చేశారు, వెంకటాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి లక్ష్మి విజయ్ కుమార్ లు తన కుమారుడు విధ్వంసును అకారణంగా కొట్టిందని అంగన్వాడి టీచర్ సల్వాజి రాణిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించగా నిందితురాలు కొంపల్లి విద్వాన్ష్ ను కొట్టినందున అంగన్వాడి టీచర్ పై ఎస్సీ (SC/ST) కేసు నమోదు ఆడ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు

## తెలంగాణ గెజిటెడ్ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



**కొడిమ్యాల :ఫిబ్రవరి 20 మన వార్త ప్రతినిధి** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన డైరీ మరియు క్యాలెండర్ ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది కి మార్గదర్శనంగా నిలిచి అన్ని కార్యక్రమాలలో జిల్లాను ప్రగతి పతంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు లింగ రామ్మోహన్, కార్యదర్శి రాజశేఖర్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సాగర్ రావు ,సందీప్, హరి నాయక్,జ్యోతి మరియు సత్యనారాయణ, ఆరోగ్య విద్యా బోధకులు భువనేశ్వర్, శంకర్, శ్రీనివాస్ శ్రీధర్, రాజేశం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత దేశ ధాన్యాగారంగా తెలంగాణ రాష్ట్రం

**-ప్రభుత్వ అనుమతితో హల్దివాగు లోకి నీటి విడుదల...**
**-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి...**

**గజ్వేల్ ఫిబ్రవరి 20 మన వార్త ప్రతినిధి** సీఎం రేవంత్ రెడ్డి రైతులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుండడంతో భారత దేశ ధాన్యాగారంగా తెలంగాణ రాష్ట్రం రూపుదిద్దుకుంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అవుసులోని పల్లి శివారులోని కెనాల్ వద్ద హల్దీవాగు లోకి నీటిని ఇరిగేషన్ ఈఈ జితేందర్ రెడ్డితో కలిసి విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడారు. రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా కాపాడే క్రమంలో ప్రభుత్వ అనుమతి తీసుకొని నీటిని విడుదల చేయగా, దారి పొడవునా భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు పంటలకు నీరు సంవృద్ధిగా చేరుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతులు పండించిన సన్నధాన్యానికి రూ 500 బోనస్ ఇవ్వడంతో పాటు భరోసా నిధులు విడుదల చేసి అన్నదాతల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆత్మస్థైర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు బాగుండాలనే లక్ష్యంతో రైతు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు కార్యరూపం కల్పిస్తూ అన్నదాత తలెత్తుకుని తిరిగేలా చేస్తున్నట్లు చెప్పారు. అయితే రైతుల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ సత్యవాస్, ఇతర అధికారులు మురళీధర్ రెడ్డి, ఇందిర, సాహితీ, గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త, కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కీసర వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అక్షయపాత్రగా వర్ధిల్లుతున్న శ్రీ విద్యాధరి క్షేత్రం



**-వర్గల్ క్షేత్రంలో అన్న ప్రసాద వితరణ సంస్థ ఏర్పాటు...**

**వర్గల్ మండల్ ఫిబ్రవరి 20 మన వార్త ప్రతినిధి** శ్రీ విద్యా సరస్వతి స్వరూపమైన శ్రీ అన్నపూర్ణాదేవి సంపూర్ణ ఆశీస్సులతో భక్తులకు నిరంతరం మహా ప్రసాదాన్ని అందజేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. వర్గల్ క్షేత్రానికి అనుబంధంగా నిర్మించిన శ్రీ విద్యా సరస్వతి అన్న ప్రసాద వితరణ (మహా భోజనశాల) కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీ విద్యా సరస్వతి అమ్మవారు భక్తుల పాలిట కొంగుబంగారంగా, కల్పతరువే కాకుండా ఆధ్యాత్మిక భావనలకు ఉద్దీపనగా విలసిల్లుతోందని స్పష్టం చేశారు. విశ్వంలోని జీవులందరికీ పోషణ బాధ్యతలు చూసే శ్రీ అన్నపూర్ణ దేవి కాగా, "అన్న" అంటే ఆహారం, "పూర్ణ" అంటే సంపూర్ణమని, ఆకలి తీర్చే శక్తికి ప్రతీక అని గుర్తు చేశారు. ముఖ్యంగా అమ్మవారి ఆశీస్సులు, దాతల సహకారంతో ఈ పుణ్యక్షేత్రం విలసిల్లుతుండగా, తెలంగాణ జిల్లాల్లోనే సుప్రసిద్ధ ఆలయంగా తీర్చిదిద్దాలన్నది తమ ముందున్న లక్ష్యమని ఆయన వివరించారు.

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్ కు ఘన సన్మానం



**-ముత్యాలమ్మ నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు...**

**గజ్వేల్ ఫిబ్రవరి 20 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ ఆలయంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో, ఇటీవల నూతనంగా ఎన్నికైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు, 16వ వార్డు కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి దంపతులకు చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపిన కుమ్మరి సంఘం అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆదర్శవంతమైన మున్సిపల్ గా తీర్చిదిద్దడం కోసం ఎల్లప్పుడూ పనిచేయాలని వారిని కోరుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ కమ్మరి సంఘం అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్, మల్కాజ్‌గిరి నియోజకవర్గం గేట్ ఫ్రీ లక్ష్యంగా రైల్వే అండర్ బ్రిడ్జ్ లపై జాయింట్ ఇన్స్పెక్షన్



**-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు మూడు సంవత్సరాల్లో రైల్వే గేట్ల సమస్యకు ముగింపు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 20 మన వార్త** :మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధికి కీలకమైన రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులపై ఈ సమగ్ర జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించబడింది.మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి రైల్వే, రెవెన్యూ, జలమండలి, విద్యుత్తు, ప్రాజెక్ట్స్ మరియు ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలిసి అల్వాల్ బిహెచ్ఇఎల్ కాలనీ బిపి -04 రైల్వే గేటు వద్ద ప్రతిపాదిత ఆర్ యు బి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అలాగే బిపి -05 వెంకటాపురం వద్ద ప్రతిపాదిత ఆర్ యు బి పనుల పురోగతిని కూడా సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులు సమర్పించిన ప్రణాళికలు, సాంకేతిక అంశాలు, భూసేకరణ మరియు యుటిలిటీ మార్పిడి పనులపై ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్మాణాలను సమయానికి పూర్తి చేయాలని స్పష్టంగా ఆదేశించారు. రైల్వే చక్రబంధానికి శాశ్వత పరిష్కారం మల్కాజ్‌గిరి ప్రాంతంలో రైల్వే గేట్లు తరచుగా మూసివేయబడడం వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలు, అత్యవసర సేవలకు కలిగే అంతరాయాలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.ఆర్ యు బి ల నిర్మాణం పూర్తయిన తర్వాత మల్కాజ్‌గిరి రైల్వే చక్రబంధం నుంచి పూర్తిగా విముక్తి పొందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా సాఫీ రవాణా సదుపాయం అందుబాటులోకి వస్తుందని చెప్పారు.రాబోయే మూడేళ్లలో మల్కాజ్‌గిరిని పూర్తిగా 'గేట్ ఫ్రీ మల్కాజ్‌గిరి'గా తీర్చిదిద్దడం మా లక్ష్యం. ఈ దిశగా నిరంతర కృషి కొనసాగుతుంది అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.హై టెన్షన్ లైన్ డబుల్ రోడ్ పనుల పరిశీలన అదే విధంగా మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో అల్వాల్ హై టెన్షన్ లైన్ డబుల్ రోడ్ పనులను కూడా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.వి.బి.ఆర్ గార్డెన్స్ నుండి ఎస్.ఎన్. రెడ్డి ఎన్క్లేవ్ వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవుతో 4.5 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఈ డబుల్ లైన్ రోడ్, కొంపల్లి నేషనల్ హైవే 44తో అనుసంధానం అవుతూ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాన్ని అందించనుంది.ఈ రోడ్ పూర్తయిన తర్వాత ప్రాంతీయ ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని, స్థానిక కాలనీల మధ్య అనుసంధానం మెరుగుపడుతుందని అధికారులు వివరించారు. ట్రాఫిక్ విభాగంతో సమన్వయం పెంచి పనులు వేగంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.మల్కాజ్‌గిరి ప్రాంత అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుంది.రైల్వే గేట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, కొత్త రహదారుల ద్వారా ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి నగర అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.ప్రభుత్వ శాఖల సమన్వయంతో వేగవంతమైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయానికి విరాళం అందజేసిన వేముల మనోహర్




**కొడిమ్యాల:ఫిబ్రవరి 20 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల కేంద్రంలోని పోచమ్మ తల్లి ఆలయం పునఃనిర్మాణ దశలో ఉన్న సందర్భంలో ఆలయ అభివృద్ధి కోసం కొడిమ్యాల గ్రామానికి చెందిన వేముల మనోహర్ 5016 రూపాయలు చెన్న నరసయ్య జమున దంపతులు 5016 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాచకొండ చంద్రమోహన్, సభ్యులు జక్కుల మల్లేశం,అంకం రాజేశం,మహేష్ ఐట్ల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఆప్‌ను రాజకీయం చేయొద్దు



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 మన వార్త ప్రతినిధి** యూరియా సరఫరా విషయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్‌ను రాజకీయం చేయవద్దని యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.వరుసగా ఎన్నికలలో ఎదురైన ఓటములను జీర్ణించుకోలేక ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ప్రతిపక్షాలు యూరియా యాప్‌ను సాకుగా ఉపయోగిస్తున్నాయని ఆయన ఆరోపించారు. సర్పంచ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలను అంగీకరించలేక కొంతమంది నాయకులు రైతుల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందుబాటులో ఉందని బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట వేయడమే యాప్ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. సాగు భూమి వివరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ జరిగే విధంగా యాప్‌ను రూపొందించారని తెలిపారు. రైతులు ఇంటి వద్ద నుంచే ఆన్లైన్‌లో యూరియా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించడం ద్వారా పారదర్శకత పెరిగిందని చెప్పారు.అయితే కొంతమంది వాట్సాప్ గ్రూపులు సోషల్ మీడియాలో యూరియా కొరత ఉందని తప్పుడు ప్రచారం చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.యాప్ వినియోగంపై అవగాహన లేని రైతులు రైతు వేదికల వద్ద ఉన్న వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చని సూచించారు. ఆధార్ కార్డు పట్టా పాస్‌బుక్ ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ ఆధారంగా రెండు నిమిషాల్లో నమోదు పూర్తి చేసి మరుసటి రోజే యూరియా అందజేస్తున్నారని వివరించారు.ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఉద్దేశంతో ప్రచారం చేస్తున్న వారి మాటలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం




**రామాయంపేట ఫిబ్రవరి 20 ( మన వార్తప్రతినిధి )** రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గా గెలుపొందిన గజవాడ లావణ్య నాగరాజు గుప్తను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు సూదం మల్లేశం ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు శివ నంది నారాయణ మాట్లాడుతూ రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గా గెలుపొందడం చాలా అభినందనీయమని ఆర్యవైశ్య సమాజానికే గర్వకారణమని వారన్నారు, మున్సిపల్ చైర్మన్ గా గెలుపొంది ప్రజాసేవ చేయడం కోసం ముందుకు రావడం అభినందనీయమని, మున్సిపల్ చైర్మన్ గా రామయంపేటలో అన్ని రంగాలలో అభివృద్ధిపరిచే విధంగా వారికి ఆ భగవంతుడు అన్ని విధాలుగా సహకరించాలని వారుకోరారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షుడు శివనంది నారాయణ, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు సూదం మల్లేశం, ఆర్యవైశ్య మహాసభ టెక్నికల్ మాజీ జిల్లా ఇన్చార్జ్ బద్రి నారాయణ, ఆర్యవైశ్య మహాసభ రామాయంపేట మండల సెక్రెటరీ ఎనిశెట్టి అశోక్, శ్రీమహంకాళి దేవాలయా డైరెక్టర్ దారం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్న మైనంపల్లి...

**-ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం మైనంపల్లి హనుమంతరావు...**

**రామయంపేట ఫిబ్రవరి 20 ( మన వార్త ప్రతినిధి )** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం నేడు రామాయంపేట మున్సిపల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పర్యటించి 11వ వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వర్షాలు పడితే నీరు మొత్తం ఇళ్లల్లోకి వస్తుందని రోడ్లు బాగా లేక బైకులపై వెళ్తే ఆరోగ్య సమస్యలతో పాటు వెన్నుపూస నొప్పులు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని కాలనీవాసులు ఎన్నికల సమయంలో మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకుపోవడంతో, నేడు సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను కలుపుకొని సమస్యల పరిష్కారం కోసం వార్డులో పర్యటించారు, రామాయంపేట ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ఏ వార్డులో ఏ సమస్య ఉందో తెలుసుకోవడానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు, వైస్ చైర్మన్ నవనీత గణేశ్, తో పాటు కౌన్సిలర్ల తో ఆయన మున్సిపల్ పట్టణంలో పర్యటించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు గుప్తా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఎన్నికల సమయంలో హామి ఇవ్వడం జరిగిందని, నమ్మకంతో ప్రజలు ఓటేసి గెలిపించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదనే ఉద్దేశంతో రామాయంపేటకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధిపరిచేందుకే వార్డులలో పర్యటించడం జరుగుతుందని ఆయన తెలిపారు, రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ సహకారంతో మున్సిపాలిటీకి మరిన్ని నిధులు తీసుకువచ్చి ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి పరుస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు గుప్త వైస్ చైర్మన్ నవనీత గణేష్ 11 వ వార్డు కౌన్సిలర్ శ్యామల స్వామి, తోపాటు కౌన్సిలర్లు నాగరాజు గుప్తా,రంజిత్, సందీప్, తోపాటు మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, చింతల స్వామి, దేమే యాదగిరి, డాకి స్వామి, చింతల యాదగిరి, విప్లవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గం...



**రామయంపేట ఫిబ్రవరి 20 ( మన వార్త ప్రతినిధి)** రామయంపేట మున్సిపల్ లోని 12 వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని వార్డులో ఉన్న సమస్యలన్నింటిని కూడా ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ దృష్టికి తీసుకుపోయి నిధులు తీసుకువచ్చి పరిష్కరించేందుకు చేస్తానని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా తెలిపారు, రామాయంపేట మున్సిపాలిటీలో ఇటీవల నూతనంగా ఎన్నికైన పాలకవర్గం బాధ్యతలను స్వీకరించారు మున్సిపల్ చైర్మన్గా బెజవాడ లావణ్య నాగరాజు తోపాటు వైస్ చైర్మన్ నవనీత గణేష్ ఇతర మున్సిపల్ కౌన్సిలర్లు బాధ్యతలు చేపట్టారు, మున్సిపల్ కార్యాలయంలో పూజలు నిర్వహించి అనంతరం చైర్మన్ లావణ్య నాగరాజు వేద మంత్రోచ్ఛరణల మధ్య బాధ్యతలు స్వీకరించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కార్యాలయం తరలివచ్చి ఆమెను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ కౌన్సిలర్లను పలువురు శాలువాలతో సన్మానించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, ఏడవ వార్డు కౌన్సిలర్ నాగరాజు, లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రామయంపేట మున్సిపల్ ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ల సహకారంతో మున్సిపాలిటీకి నిధులు తీసుకువచ్చి ప్రతి వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందని, రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా రామాయంపేట మున్సిపాలిటీ తీర్చిదిద్దుతామని, రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి కోసం నాయకులు పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్మన్ నవనీత గణేష్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ రఘువరన్, మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, శ్రీధర్ రెడ్డి, డాకి స్వామి, చింతల యాదగిరి, విప్లవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ ఫిబ్రవరి 20 (మన వార్త )**పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం వేములవాడ పట్టణంలో 14, 19 వార్డుల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికర రాకేష్ కౌన్సిలర్లు తూము మధు, అన్నారం శ్రీనివాస్, కుమ్మరి శిరీష శ్రీనివాస్, తోట రాజు, కొండా శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యవతారంలో దర్శనమిచ్చిన లక్ష్మీ నరసింహుడు...



**-సాయంత్రం రాత్రి శేష వాహన సేవ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో నిత్యారాధనల అనంతరం లక్ష్మీనరసింహుడిని మత్స్యావతారంలో అలంకరించి భక్తుల దర్శనార్థం తిరువీధులలో ఊరేగింపు వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ప్రధాన అర్చకులు , ఉప ప్రధాన అర్చకులు , యజ్ఞా చార్యులు , వేద పండితులు , ఆలయ అర్చక బృందం , పారాయణికులు , ఆలయ కార్య నిర్వాహణాధికారి జె. భవాని శంకర్ , ఆలయ అనువంశీక ధర్మకర్త బి. నరసింహమూర్తి , ఉప కార్య నిర్వహణ అధికారి , సహాయ కార్య నిర్వహణ అధికారి , పర్యవేక్షకులు , ఉద్యోగ సిబ్బంది , భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించు కున్నారు. శ్రీమన్నారాయణుని యొక్క విభవ అవ తారములలో అత్యంత ప్రసిద్ధి చెందినది మత్స్యావతారం. ఈ అవతారం స్వామి యొక్క భక్త రక్షణ తత్పరతను మరియు సృష్టి కార్యానికి ఆటంకం కలిగించే దానవుల సంహారం బ్రహ్మాది దేవతలకు సృష్టిని నిర్వహించుటకు వేదములను అనుగ్రహించుట మొదలగు ఎన్నో విశేషములను తెలియజేయుచున్నది. ఈ లోకములన్ని తన సంతానం కనుక వారిని కూడా తన చల్లని చూపులతో రక్షించు తత్త్వం ఈ మత్స్యావతారములోని విశిష్టత. సాయంత్రం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం రాత్రి శ్రీ స్వామివారిని శేష వాహన సేవలో అలంకరించి తిరుపూడ ప్రధాన అర్చకులు , ఉప ప్రధాన అర్చకులు , యజ్ఞా చార్యులు , పారాణికులు అత్యంత వైభవంగా ఊరేగింపు వేడుకను నిర్వహించారు. భూ మండలమును తన వాహనము అనగా మోయునది లేదా తీసుకువచ్చునది అని అర్థము , ఆదిశేషుడు సమస్త శిరస్సు పై మోయుట సర్వలోకాధిపతి అయిన భగవానుడికి శయ్యగామారుట భగవానుడు ఈ లోకంలో నడియాడినప్పుడు పాదుకలుగా , కూర్చున్నప్పుడు ఆసనముగా వివిధ ప్రక్రియలలో కైంకర్యములను నిర్వహించుచు ఆదిశేషుని వాహన సేవ బ్రహ్మోత్సవ ఆదిలోనే వాహన సేవగా నిర్వహించబడుట ఎంతో విలక్షణమై ఉన్నది.

## పట్టణాన్ని ప్రగతివైపు పరుగులు పెట్టిద్దాం



**-ప్రజల సంక్షేమ,అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తా...**

**-అంబరు పేట మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...**

**-మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం....**

**మధిర,ఫిబ్రవరి 21 ( మన వార్త):**ప్రజలకు కావాల్సిన వైద్యం,రహదారులు,విద్యుత్, మంచినీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి మధిర పట్టణాన్ని ప్రగతివైపు పరుగులు పెట్టిస్తానని మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.గత రెండేళ్లగా అంబారుపేట ప్రజలు మంచినీళ్లు అందక ఇబ్బందులు పడుతున్నారని,దీనికి కారణం రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు మిషన్ భగీరథ పైప్ లైన్ కొట్టుకుపోయిందని అప్పటినుంచి అంబారుపేటకు మంచినీళ్ల రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంచినీటి సమస్యలను పరిష్కరించాలని 3వార్డు కౌన్సిలర్ బెజ్జం రాజు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ విషయమై సానుకూలంగా స్పందించిన చైర్మన్ సుజాత,అంబారుపేటకి మంచినీళ్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.ప్రజల నమ్మకానికి అనుగుణంగా వారి సంక్షేమం, మధిర పట్టణ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు.

## స్తంభం పెల్లి సాయిబాబా ఆలయంలో మన వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ...



**బోయిన్పల్లి ఫిబ్రవరి 20 (మన వార్త )** బోయినపల్లి మండలం స్తంభం పెల్లి సాయిబాబా ఆలయంలో శివ సాయి జగన్మాత యోగాసనం పీఠాధిపతులు ఆధ్యాత్మిక వాతావరణంలో 'మన వార్త' నూతన సంవత్సర క్యాలెండర్ను పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ అనసూయ మాత శ్రీ రామానంద గిరి స్వామి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ సమాజానికి మంచి మార్గదర్శకంగా నిలిచే పత్రికలు ధార్మిక, సాంస్కృతిక విలువలను ప్రజల్లో పెంపొందించాలన్నారు. 'మన వార్త' పత్రిక ప్రజలకు సత్వర సమాచారం అందిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తోందని అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ గురు దేవ దాస్ స్వామి, మన వార్త ఇంచార్జ్ దెబ్బేటి ప్రవీణ్, కమలాకర్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, గణేష్ గౌడ్, రాములు, యాదగిరి, కర్ణాకర్ లక్ష్మీపతి గౌడ్,తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం స్వామిజీ ఆశీస్సులు అందజేశారు.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమా వేములవాడ వేదికగా బీఆర్ఎస్ సవాల్



**వేములవాడ ఫిబ్రవరి 20 (మన వార్త )**వేములవాడ నియోజకవర్గంలో రాజకీయ వేడి రాజుకుంది. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు నివాసంలో బీఆర్ఎస్ పట్టణశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వేములవాడలో అసలు ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలకు వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇంచార్జి లక్ష్మినరసింహారావుపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని, కాంగ్రెస్ నాయకులు బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలని హితవు పలికారు. ుబీఆర్ఎస్ పార్టీ బీఫాంపై గెలిచిన కౌన్సిలర్లను అక్రమంగా పార్టీలో ఎలా చేర్చుకుంటారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు. చేతనైతే అభివృద్ధి అంశంపై బహిరంగ డిబేట్ పెట్టాలని, తాము సిద్ధమని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దళిత సామాజిక వర్గానికి అన్యాయం చేస్తున్నారని, కేవలం ఒకే వర్గానికి పదవులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఆది శ్రీనివాస్ రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేస్తూ, ఆయన ఎన్ని పార్టీలు మారారో, ఎన్ని కండువాలు కప్పుకున్నారో ప్రజలందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెరిగాయని, ఆది శ్రీనివాస్ మోసం చేశారని సొంత పార్టీ నాయకులే ఏడుస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఎద్దేవా చేశారు.ముఖ్యంగా, నిన్న ప్రెస్ మీట్లో మాట్లాడిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ గతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారేనని, ఆ విషయాన్ని వారు మరవద్దని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, సిరిగిరి చందు, గోలి మహేష్, కందుల క్రాంతికుమార్, జోగిని శంకర్, గుడిసె సదానందం, వెంకట్ రెడ్డి, రేగుల రాజేశం, నిమ్మశెట్టి రాజు, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రాధకిషన్ రావు, రాంబాబు, గోస్కుల నర్సయ్య, మామీండ్ల కనకయ్య, చందనం శ్రీనివాస్, ప్రేమ్ చారీ, ఉమర్, మీర్యాల సంతోష్, పోతు అనిల్, రఫీ, అల్లాడి శ్రీనివాస్, బోల్లం దేవరాజు, ఆసద్, రాజు, శివరాజ్ లతో పాటు భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్ సుజాత...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 20 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామంలో రెండో అవార్డులో అంతర్గత మురుగు కాలువల తో పాటు సిసి రోడ్ పనులను స్థానిక సర్పంచ్ గడ్డం సుజాత ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం సుజాత, పంచాయతీ రాజ్ సైట్ ఇంజనీర్ మహేందర్, ఉప సర్పంచ్ గడిల సుధాకర్, పాలకవర్గ సభ్యులు సిద్ధిరాములు, రాములు, చంద్రశేఖర్, అనురాధ, మంగమ్మ తో పాటు గ్రామస్తులు గోపాల్,ఎల్లం, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు

## మీసేవ ఆపరేటర్లను యధావిధిగా కొనసాగించాలి...

**-గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20** మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయంలలో పనిచేయుచున్న మీసేవ ఆపరేటర్లను యధావిధిగా కొనసాగించాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తహసిల్దార్ కార్యాలయంలలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా పనిచేస్తూ , తహసీల్దార్ కార్యాలయాలకు వెన్నెముకలా ఉన్నటువంటి మీసేవ ఆపరేటర్లను తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో యధావిధిగా కొన సాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలలో పని చేయుచున్న మీసేవ ఆపరేటర్ల అందరికీ ఎంతో మేలు జరుగుతుందని ఆశా భవం వ్యక్తం చేశారు. తహసిల్దార్ కార్యాలయాల్లో పనిచేయుచున్న మీసేవ ఆపరేటర్లకు గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పూర్తిగా తమ మద్దతును తెలుపుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పీఎంశ్రీ స్కూళ్లలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో అభివృద్ధి పనులపై సమీక్ష...**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 20 (మన వార్త )**జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక అయిన స్కూళ్లలో మొదలు పెట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ



కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.పీఎంశ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక అయ్యాయని, వాటిలో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీలు, వర్షం నీరు ఇంకుడు గుంతలు ఇతర నిర్మాణాలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పీఎంశ్రీ కింద ఎంపికైన విద్యాలయాల్లో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో పనులను జిల్లా విద్యాధికారి పరిశీలించాలని ఆదేశించారు. కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సూచించారు.సమీక్షలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణ రావు, ఏఈలు నాగరాజు, అశోక్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో అన్నదానం

**-అన్నదానం అన్నింటికంటే గొప్పదనం : కోన ధని కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్...**

**మధిర ఫిబ్రవరి 20( మన వార్త):**మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శు



క్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది.అన్నదాన కార్యక్రమాన్ని మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా దని కుమార్ ప్రారంభించారు.అమ్మవారి సన్నిధిలో ప్రార్థనలు చేసి, అన్నప్రసాద వితరణకు శ్రీకారం చుట్టిన కోనా దని కుమార్ మాట్లాడుతూ, అన్నదానం అన్నిటికంటే గొప్ప దానం.భక్తుల ఆకలి తీర్చడం అంటే అమ్మవారి సేవ చేయడమే అని, అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదాన దాతలు కొల్ల ప్రసాద్,శైలజ,పల్లపోతు గోపాలకృష్ణ మూర్తి.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు,ప్రధాన కార్యదర్శి కుంచం కృష్ణారావు,కోశాధికారి దాచేపల్లి రాము కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఎయిడ్స్ అవగాహన కలిగి ఉండాలి




**ఆశమిత్ర లంకా కొండయ్య** మధిర పట్టణంలో గత 5 రోజుల నుండి నడుస్తున్న మధిర శివాలయం జాతరలో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (నాకో )తరపున తెలంగాణ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ తరపున ఖమ్మంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ (జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రోసి ప్రోగ్రాం )అధికారి డాక్టర్ చందు నాయక్ సూచనల మేరకు పీహెచ్ సీ దెందుకూరు నుండి ఆరోగ్య పరివేక్షకులు మధిర ఆశమిత్ర లంకా కొండయ్య స్వచ్ఛందంగా రాత్రిపూట శివరాత్రి జాతరకు వచ్చిన యువతకు,ప్రజలకు సంపూర్ణశీగా ఎయిడ్స్ పై అవగాహన పరచినారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ,ప్రపంచాన్ని పట్టిపిడిస్తున్న హెచ్ఐవి /ఎయిడ్స్ మహా మ్మారి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో నిత్యం జన సమూహములో ఎయిడ్స్ పై వినూత్న రీతిలో అవగాహన కలిపిస్తున్నానని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమానికి పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు పారా మెడికల్ సిబ్బంది కొండయ్యకు సహకరిస్తున్నట్లు కొండయ్య వివరించారు.అదే విధంగా ఐ ఇ సీ మెటీరియల్ (ప్రచార సామాగ్రి,కరపత్రాలు ఫ్లెక్సీలు ) జిల్లా మాస్ మీడియా విభాగం (ఆరోగ్య శాఖలో ఇది ఒక వింగ్ ) మధిర షేర్ ఎన్ జీ ఓ గోపాల్ రెడ్డి, కిండ్లీ స్వచ్ఛంద సంస్థ వి అనుషా కృష్ణారెడ్డి దంపతులు అందిస్తూన్నట్లు కొండయ్య తెలిపారు.

## వేములవాడ రూరల్ మండల పరిధిలో గల ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు: వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం



**వేములవాడ ఫిబ్రవరి 20 (మన వార్త )**వేములవాడ అర్బన్ మండల పరిధిలో గల హన్మక్కపల్లి గ్రామానికి చెందిన రోమాల భూమయ్య అనే రైతుకి చెందిన పొలం దగ్గర కట్టేసిన ఆవు దూడ పై చిరుత దాడి చేసి చంపినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. వేములవాడ పట్టణ శివారులోని హన్మక్కపల్లి వరకు చిరుత సంచారం వుంది కాబట్టి వేములవాడ రూరల్ పరిధిలో గల గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు పొలం వద్దకు వెళ్ళేటప్పుడు ఒంటరిగా వెళ్లకుండా ఉండాలి అని,పొలం వద్ద పశువులను రాత్రి పూట ఉండకుండా ఇంటి వద్ద కట్టేసుకోవాలి అని, రాత్రి పూట పొలం వద్దకు వెళ్లకుండా ఉండాలి అని, చిరుత సంచారం గుర్తిస్తే సమాచారం ఇవ్వాలి అని తెలిపారు.


## రోడ్డు భద్రతా పై అధికారులతో సమీక్ష సమావేశం...



**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20**రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించి ప్రజల ప్రాణాలను రక్షించడం కోసం జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో జిల్లాలో రోడ్డు భద్రతా పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో జిల్లాలో జరిగిన ప్రమాదాలకు గల కారణాలు అడిగి తెలుసుకుని వాటిని గుర్తించి ఆ ప్రదేశాల్లో మళ్లీ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సాధించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రధాన రహదారులపై స్పీడ్ గన్స్ ఏర్పాటు చేసి , స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో మైనర్ బాలుర డ్రైవింగ్ ని కట్టడి చేసి డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయాలని తెలిపారు. జిల్లాలో ఉన్న పాఠశాల బస్సులు అన్ని కండిషన్లు ఉన్నాయా..లేవా అని చెక్ చేసి లేని వాటిని చేయాలని సూచించారు. యాక్సిడెంట్ రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు , జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి..వాటి పై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే అథారిటీ , పంచాయతీరాజ్ , మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్ సేఫ్టీ సమావేశాల్లో చర్చించిన అంశాలకు సంబంధించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్పీ అక్షాంక్ష యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి తగు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అతివేగంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు , స్పీడ్ గన్స్‌తో తనిఖీలు మద్యం సేవించి వాహనం నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి కేసులు నమోదు చేయడం జరుగు తుందని , హెల్మెట్ , సీట్ బెల్ట్ తప్పనిసరి ఉల్లంఘనలకు జరిమానాలు విధించి , బ్లాక్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు , స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ , ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి , రోడ్డు భవనాల శాఖ అధికారి సరిత , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**-డాక్టర్లు మెడికల్ సిబ్బంది వస్తున్నారా..లేదా అని ఆరా...**
**-ఓపి పేషంట్లతో జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట మంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ప్రాథమిక వైద్యశాలని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఆసుపత్రి లో డాక్టర్ , మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా..లేదా అని రిజిస్టర్ చెక్ చేసారు. ఈరోజు ఓపి కి ఎంత మంది వచ్చారు. వారు ఏ సమస్య తో వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు , ఎక్కువగా రోగులు ఇబ్బందులతో వస్తున్నారని అడిగారు. మెడిసిన్స్ అన్ని సరిపోను అందుబాటులో ఉన్నాయ అని అడిగారు. గత నెలలో ఈ ఆసుపత్రిలో ఎన్ని డెలివరీలు జరిగాయి , అందులో నార్మల్ డెలివరీ ఎన్ని అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. ఈ ఆసుపత్రిలో ఇటీవల నార్మల్ డెలివరీ జరిగిన గర్భిణి స్త్రీ కి ఫోన్ చేసి పుట్టిన బిడ్డ ఆరోగ్యం ఎలా ఉంది. ఎంత బరువులో పుట్టరు. ఆసుపత్రి లో డాక్టర్ , సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకుంటునరని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కూడా లేవని చెప్పారు.

## వేములవాడలో చిరుత సంచారం- ఆవు దూడపై దాడి




**-ఘటన స్థలాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.....**

**వేములవాడ ఫిబ్రవరి 20 (మన వార్త )**వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని హన్మక్కపల్లిలో చిరుతపులి కలకలం సృష్టించింది. అర్ధరాత్రి రైతు రోమాల భూమయ్యకు చెందిన ఆవు దూడపై చిరుత దాడి చేసి చంపేసింది. పాదముద్రలను పరిశీలించిన అటవీ శాఖ అధికారులు ఇది చిరుత పనేనని నిర్ధారించారు. అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉన్న ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఘటనాస్థలికి చేరుకున్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు బాధిత రైతును పరామర్శించారు. ప్రభుత్వం నుండి రైతుకు తగిన నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. చిరుతను పట్టుకునేందుకు అటవీ అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. చైర్మన్ వేగంగా స్పందించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు..

**-పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సేవాలాల్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20**రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదినం సందర్భంగా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు చెప్పిన అనంతరం ఆయన మాట్లాడుతూ




రాష్ట్ర సేవల అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన సందర్భంగా 2023లో సేవాదళ్ బాధ్యతలు తీసుకొని ఎమ్మెల్యే ఎన్నికల్లో ప్రతి ఒక్క అసెంబ్లీ వైస్ గా సేవాదళ్ వాలంటీర్స్ నియమించి ఎమ్మెల్యేలు గెలుపు కొరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలను పటిష్టంగా పని చేసి అలాగే ఎంపీ ఎలక్షన్లో ప్రతి ఒక్క పార్లమెంటు వైస్ గా ఇంచార్జ్ లను నియమించి ఎంపీలు గెలుపు కొరకు సేవాదళ్ రాష్ట్రవ్యాప్తంగా 8 స్థానాలు గెలుపొందారు. ప్రతి ఒక్క కార్యక్రమాని రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోండి , ప్రజా ప్రభుత్వం నేడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్క కార్యక్రమంలో సన్న బియ్యం గాని, ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ మరెన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో 5 లక్షల ఇల్లు కట్టుకున్నటానికి అలాగే రాబోయే రోజులు ఇంకెన్నో కార్యక్రమాలు చేస్తారని స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుపు ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్,జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్, బ్లాక్ సేవాదళ్ అధ్యక్షులు లోక్ దాస్ ఉప్పలయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పుట్ట శివకుమార్, బత్తిని జితేందర్,ప్రకాష్,శ్రీనివాస్, రాజు గౌడ్, సురేందర్, రాజశేఖర్, అంకం రాజేష్, మహిళా జిల్లా నాయకురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం




**- సీడీపీవో: శ్రీలత...**

**శంకరపట్నం:ఫిబ్రవరి20(మనవార్త ప్రతినిధి)**పౌష్టికాహారంతోనే గర్భిణీలు,బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో శ్రీలత అన్నారు.శంకరపట్నం మండలం గుడాటిపల్లి అంగన్వాడి సెంటర్లో ఐసీడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపివో శ్రీలత హాజరై మాట్లాడారు..నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఇప్పటి నుండే వారి శారీరక మానసిక వికాసానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.సరైన పోషకాహారం పిల్లలకు అవసరమని వివరించారు.పిల్లల బరువులు ఎప్పటికప్పుడు గమనించి సరైన పోషకాహారం అందించాలన్నారు.అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలని సూచించారు సూచించారు.అనంతరం అక్షరాభ్యాసం,అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పురం అనూష,ఉప సర్పంచ్ సుభాష్ రెడ్డి,వార్డు సభ్యులు గణపతి,రమ,హెల్త్ విజిటర్ ప్రణీత,హెల్త్ సూపర్వైజర్ సరోజన,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,అంగన్వాడి టీచర్ సునీత,ఏఎన్ఎం గీత,ఆశా కార్యకర్తలు,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## పేద కుటుంబ వివాహానికి బీటీఆర్ ఫౌండేషన్ అండ..

**-రూ.10 వేల విలువైన టేక్ మంచాల అందజేత...**

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 20 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన కాసారపు రవి గౌడ్□లత దంపతుల కుమార్తె దాక్షాయణి వివాహం సాయి తేజ



గౌడ్‌తో జరుగుతున్న సందర్భంగా శుక్రవారం బెంద్రం తిరుపతిరెడ్డి బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల విలువైన టేక్ మంచాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. గ్రామాల్లోని యువకులు, సేవా ప్రతినిధులు అవసరమైన కుటుంబాల వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ సేవా కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బోయిని రంజిత్,పిట్టల అశ్విని,కర్ల లక్ష్మణ్,కట్ట నరసింహారెడ్డి,కర్ల అరుణ్,సందవేని శేఖర్,కర్ల తిరుపతి,మొగ్గం దేవయ్య,నేరళ్ల మధు,నాయిని పరశురాములు,మందాల నరేందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బైకు దొంగల ముఠా అరెస్ట్ 14 ద్విచక్రవాహనాలు స్వాధీనం



**-ముగ్గురు మైనర్లు సహా ఐదుగురు అదుపులోకి...**

**ఫిబ్రవరి 20 (మన వార్త ప్రతినిధి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను ఎల్కతుర్తి పోలీసులు గుట్టురట్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో ముగ్గురు మైనర్లు ఉన్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.4 లక్షల 69 వేల విలువైన 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ పులి రమేష్ వివరాలు వెల్లడించారు. పట్టుబడిన నిందితుల్లో షేక్ సల్మాన్ (19) వరంగల్ ఉర్సు కరీమాబాద్‌కు చెందినవాడు కాగా, భూక్య చందులాల్ (28) మహబూబాబాద్ జిల్లాకు చెందినవాడు. మరో ముగ్గురు మైనర్లు ఉన్నట్లు తెలిపారు. నిందితులు హనుమకొండలోని కాపువాడ అలంకార్ రాయపుర ప్రాంతాల్లో నివసిస్తూ పరస్పరం స్నేహం ఏర్పరుచుకుని సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చోరీలకు పాల్పడ్డారని చెప్పారు. పార్క్ చేసి హ్యాండిల్ లాక్ చేయని ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని వరంగల్ కమిషనరేట్ పరిధితో పాటు కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ జమ్మికుంట ప్రాంతాల్లో మొత్తం 14 వాహనాలను చోరీ చేసినట్లు విచారణలో తేలింది. ఎల్కతుర్తి గ్రామంలో నమోదైన రెండు కేసులపై ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించాయి. ఎల్కతుర్తి వద్ద వాహన తనిఖీల్లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా చోరీలను అంగీకరించారు. వారి సమాచారంతో హనుమకొండ రాయపుర ప్రాంతంలో దాచిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన ఎస్సై ప్రవీణ్ కుమార్ ఏఎస్ఐ శంకర్ ఉబేదుల్లా హెడ్ కానిస్టేబుల్ విటల్ బక్కయ్య అఖిల్ సుమన్ గణేష్ వికిల్ రంజిత్ స్వరూపలను ఉన్నతాధికారులు అభినందించారు.

## గాలిపల్లిలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**-ఈ నెల 27,28,మార్చి 1న కబడ్డీ,వాలీబాల్ పోటీలు ఎంట్రీ ఫీజు లేదు..**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 20 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో ఈతరం యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఈ నెల 27,28 మరియు మార్చి 1 తేదీలలో ఉమ్మడి జిల్లా (గ్రామీణ) స్థాయి కబడ్డీ,వాలీబాల్ పోటీలను జెడ్పీహెచ్ఎస్ గాలిపల్లి క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు యూత్ క్లబ్ అధ్యక్షుడు ఎస్‌పి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పోటీల్లో పాల్గొనే జట్లకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.15,000,ద్వితీయంగా రూ.10,000,తృతీయంగా రూ.7,500,నాల్గవ స్థానానికి రూ.5,000 నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందజేయనున్నట్లు వెల్లడించారు. క్రీడాకారులు సమయపాలన పాటించి,ఎంపైర్ నిర్ణయాన్ని గౌరవిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. పోటీల్లో పాల్గొనేవారు తప్పనిసరిగా తమ స్వగ్రామానికి చెందిన వారై ఉండాలని,ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు. పాల్గొనే జట్లకు భోజన వసతి సహా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల జట్లు ఎన్‌వి శ్రీనివాస్ గౌడ్ (9581518823),సాన బాబు (పీఈటీ)□9440350422,కె.శ్రీనివాస్ యాదవ్ (స్పోర్ట్స్ ఇన్‌చార్జ్)□8186050941 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## డ్రగ్స్ అక్రమ రవాణా నిర్మూలనకై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి....

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20**జిల్లాలో డ్రగ్స్ వినియోగం మరియు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్



హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ , ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు నెలలో కొత్తగా ఎన్ని కేసులు నమోదు అయ్యాయని ఆరా తీసి డ్రగ్స్ ఏమైనా పట్టుకున్నారా..అని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మూత పడిన కంపెనీలు , చిన్న చిన్న కంపెనీల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. మూత పడిన కంపెనీలలో ఏమైనా డ్రగ్స్ తయారీ , సరఫరా చేస్తున్నారా..అని తనిఖీ చేసి రీ ఓపెన్ చేస్తే కేసులు నమోదు చేసి తగు చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ షాపులు కూడా నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పడి నందున సర్పంచ్ లకు శిక్షణ తరగతులు జరుగు తున్నాయి , అందులో భాగంగా సర్పంచ్ లకు కూడా మత్తు పదార్థాల నియంత్రణ పై శిక్షణ ఇచ్చి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మున్సిపాలిటీలలో కొత్త పాలక వర్గాలు ఏర్పాటు అయ్యాయి కాబట్టి వార్డు మెంబెర్ లకు కూడా అవగాహన కల్పించి వార్డులలో ఏమైనా గంజాయి , మత్తు పదార్థాలు వాడుతున్నా , ఏమైనా అను మానాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో అందరూ సమన్వయంతో డ్రగ్స్ నిర్మూలన జిల్లాగా ఉండేందుకు సహక రించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ , జిల్లా సంక్షేమ అధికారి నర్సింహ రావు , వైద్య ఆరోగ్య శాఖ అధికారి మనోహర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం



**శంకరపట్నం:ఫిబ్రవరి20(మనవార్త ప్రతినిధి)** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,, ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్య సేవలు,చికిత్సలు పొందిన పేదలకు ఆర్థికంగా కొంత మేరకు చేయూతనందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్‌ఎఫ్) ఆర్థిక సహాయాలు అందజేస్తున్నదన్నారు. అయితే కొందరు ఈ చెక్కులను కాజేసే ప్రయత్నం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. ఇతరులకు మంజూరైన చెక్కులను బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకోవడం అక్రమమని,ఇలాంటి అక్రమాలకు పాల్పడే వ్యక్తులను కఠినంగా శిక్షించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. తన దృష్టికి వచ్చిన ఘటనలపై పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పుడు వస్తున్న సీఎంఆర్‌ఎఫ్ చెక్కులపై లబ్ధిదారుని ఇంటి పేరుతో సహా పూర్తి పేరు,అతని బ్యాంక్ ఖాతా నెంబర్ ఉంటున్నదని,ఒక వేళా చెక్కు దారి మళ్లినా ఇతరులు ఆ చెక్కులను ఖాతాల్లో జమ చేసుకునే అవకాశం ఉండదని,ఇక నుంచి లబ్ధిదారులు ఎలాంటి ఆందోళనకు గురికావల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. శంకరపట్నం మండలానికి 23వ విడుత కింద 44 మందికి14.22 లక్షల రూపాయలు మంజూరు కాగా,వాటిని ఇప్పుడు చెక్కుల రూపంలో అందజేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్,ఎమ్మార్వో సురేఖ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,కేశవపట్నం సర్పంచ్ రాజేంద్రప్రసాద్,హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,కొత్తగట్టు ఆలయ చైర్మన్ కోరెం రాజి రెడ్డి,పార్టీ నాయకులు గట్టు తిరుపతి,బండారు తిరుపతి,మొలంగూరి సదానందం,దుర్గం తిరుపతి,వినోద్,కవ్వ పద్మ,చింతిరెడ్డి పద్మ,గాజుల మహేష్,రాయిని రమేష్,ఆరిఫ్,పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతంగానికి నీళ్లు ఇవ్వాలని లేని పక్షంలో తెలంగాణ ఉద్యమం



**-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...**

**రాయపోల్ ఫిబ్రవరి20 (మన వార్త).** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రాజెక్టుల నిర్మాణం కోసం త్యాగం చేసిన ప్రాంతం మాదిఎందరో త్యాగాల పునాదుల మీద కెసిఆర్ ఆకుంఠత దీక్ష తో ప్రాజెక్టుల నిర్మించుకొని నీళు విడుదల చేసుకున్నాం. ఈ త్యాగాల గడ్డ కు ఎమ్మెల్యే హోదాలో నేడు నీళ్లు విడుదల చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం మంతూర్ -అనాజీపూర్ శివారులో 13డి కాలువ లో గోదావరి జలాలకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నియోజకవర్గం పరిధిలో సాగు నీరు అందించే 13డి (రామాయంపేట)కాలువ నుండి నీళ్లు విడుదల చేస్తామంటే రాత్రి నుండి కలెక్టర్ కార్యాలయం నుండి,ఏసీపీ, నీటి పారుదల శాఖ నుండి అధికారులు ఫోన్ లు చేసి రాజకీయ ఒత్తిడి ఉందని కార్యక్రమం ను అడ్డుకొని వారే విడుదల చేశారన్నారు... కెసిఆర్ హయాంలో తాము ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు నిర్మిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం కాలువలలో పూడిక కూడా తీయడం లేదని విమర్శించారు.. నీళ్లు వొస్తాయనే ఆశతో రైతులు సాగుచేసుకుంటే కాలువ నుండా పూడిక ఉండటంతో రైతులు తలా కొంత వేసుకొని పూడిక తీసుకోవడం జరిగిందన్నారు రెండున్నర ఏళ్లుగా సిద్దిపేట జిల్లా సాగునీటి సమస్యలపై సమీక్ష నిర్వహించని భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్త మంత్రిగా మిగిలిపోయాడన్నారు..రెండేళుగా ఉప కాలువలు నిర్మించాలని అసెంబ్లీ సాక్షి గా గళ మెత్తనా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. దుబ్బాక అంటేనే వ్యవసాయ నియోజకవర్గమని ఇక్కడ ప్రతి ఎకరాకు సాగునీరు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉప కాలువల నిర్మాణం కోసం భూ సేకరణ, పరిహారం, నిర్మాణం అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ హయాంలో ఇర్కోడు ఎత్తి పోతల ప్రాజెక్ట్ కు రూ. 111 కోట్లు మంజూరు అయినప్పటికీ ఇర్కోడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నత్త నడకన సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.. అలాగే నియోజకవర్గం లోని ఉప కాలువలు పూర్తి చేసి రైతంగానికి నీళు ఇవ్వాలని లేని పక్షంలో తెలంగాణ ఉద్యమం తరహా మరో ఉద్యమం నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమం మంతూర్ స్థానిక సర్పంచ్ పర్వేజ్, అనాజీపూర్ సోమని నిర్మల ఇస్తారి .గాజుల పల్లి సర్పంచ్ పంజా స్వామి. ఇరిగేషన్ డీఈ దిప్తి. ఏఈ సుమన్. సైడ్ ఇంజనీర్ సందీప్. బీఆర్ఎస్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్. వెంకట్ రెడ్డి. ఇప్ప దయాకర్. బార్గవ్. లింగం. తౌట కమాలకర్ రెడ్డి. వివిధ గ్రామాల సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## 33.కేవీ అండ్ 11 కేవి సబ్ స్టేషన్ లో వినియోగ దారుల పిరియదుల సమావేశం



**నిజామాబాద్ జిల్లా, సిరికొండ (మన వార్త) ఫిబ్రవరి 20** సిరికొండ మండల కేంద్రంలో 33 కెవి అండ్ 11 కెవి సబ్ స్టేషన్ లో శ్రీ వై నారాయణ రాష్ట్ర విద్యుత్ వినియోగదారుల చైర్మన్ గారు విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులు పరిష్కారముల వేదిక కార్యక్రమంలో భాగంగా సిరికొండ సర్పంచ్ శ్రీ మల్లెల సాయిచరణ్ గారు వారికి సిరికొండలో ప్రమాదకరంగా ఇండ్ల మధ్యలో ఉన్న 33 కెవి లైను ఊరి బయటకు మార్చుటకు మరియు లో వోల్టేజ్ సమస్య ఏ బి కేబుల్ తీసి థర్డ్ వైరు వేసి లో వోల్టేజ్ సమస్యలకు పరిష్కారం చూపాలని లూస్ లైన్లు ఉన్నచోట లైన్లు సరిచేసి అవసరమున్న చోట మరియు ఐరన్ పోల్లు ఉన్నచోట కొత్త సిమెంట్ పొల్లు వేయవలసిందిగా చైర్మన్ గారిని కోరడం జరిగింది ఇందుకు సానుకూలంగా స్పందిస్తూ 33 కెవి లైన్ గురించి సర్వే చేసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కనగందుల మురళి,చిట్యాల రంజిత్, ఇందూరి అమృత, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పునాది తల్లి బిడ్డల ఆరోగ్యం..

**-ఆరోగ్యలక్ష్మి అమలుకై అంగన్వాడీ స్థాయి కమిటీ ఏర్పాటు...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 20 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి పథకం అమలు మరింత సమర్థవంతంగా జరిగేలా అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ (ఆూమీజ)ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గర్భిణీలు,బాలింతలు మరియు చిన్నారులకు అందిస్తున్న పోషకాహార కార్యక్రమాలపై



సమగ్రంగా చర్చించారు. కమిటీ చైర్‌పర్సన్‌గా వ్యవహరించిన గ్రామ సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ తల్లి□బిడ్డల ఆరోగ్యమే గ్రామాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ, సమన్వయం ఉంటే ఆరోగ్యలక్ష్మి పథకం పకడ్బందీగా అమలవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు 12వ వార్డు సభ్యుడు కూనబోయిన రఘు పలకలు,బలపాలు పంపిణీ చేసి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,వార్డు సభ్యుడు కూనబోయిన రఘు,అంగన్వాడీ టీచర్లు కాసుపాక బాబాయి,బైరి అరుణ,ఒగ్గు విజయలక్ష్మి, మామిడి వందన,ఏఎన్ఎం స్వప్న,ఆశా కార్యకర్త గౌర్రె లక్ష్మి, మహిళా సంఘాల ప్రతినిధి కౌనబోయిన లావణ్య, గ్రామ పెద్దలు కూనబోయిన దేవయ్య, కాసుపాక దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 20, మనవార్త.** తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల్లో అధిక శాతం కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి ప్రజా ప్రజాపాలనకు మద్దతుగా మున్సిపల్ ఎన్నికల్లో అధిక శాతం మున్సిపల్ చైర్మన్, మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ భీమ్ రావు నాయక్, శ్రీనివాస్, రాజేందర్, చరణ్, అరుణ్, రమేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరించిన మల్కాజిగిరి ఎంపీ,మేడ్చల్ ఎమ్మెల్యే



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 20, మనవార్త.**బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని వేదిక బాంక్వేట్ హాల్ లో శుక్రవారం మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్ని 2026 డైరీ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారంలో లోకల్ జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని,నేడు సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు.ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంకా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డెమాను సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్,సలహదారులు కల్యాకరి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు చింత రమేష్ పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,మాజీ డీప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,సీపీఎం మండల కార్యదర్శి సృజన, సీపీఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్,మాజీ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ మాజీ ఎంపిపీ బండారు శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి నర్సింగ్ రావు,కె వెంకటేష్ గౌడ్,మైనారిటీ అధ్యక్షుడు మదార్, క్లబ్ సీనియర్ సభ్యులు ననుబోతు రాము యాదవ్,దూడల విష్ణుగౌడ్, కోఆర్డినేటర్ రావు నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు,దాసరి దయాకర్ రెడ్డి,నీరుడి అంజన్ కుమార్, కార్యవర్గ సభ్యులు చిన్నం గణేష్,భూష గణేష్, మరాటి మత్స్యగిరి, జక్కు భగీరద్ రెడ్డి, మోతె రఘు తిరుపతి రెడ్డి, జంగ నరేందర్ యాదవ్, క్లబ్ సభ్యులు బైరెడ్డి సందీప్ రెడ్డి, కొండ కింది సురేందర్ రెడ్డి సిహెచ్ రవికుమార్ బి సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ..



**జమ్మికుంట, ఫిబ్రవరి 20( మన వార్త ప్రతినిధి ):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మొత్తులగూడెం లోని 9వ వార్డు లో గొండ సుధాకర్ రాధ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శుక్రవారం 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము,కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు పొనగంటి రవీందర్ మంజూరు పత్రాన్ని లబ్ధిదారులకు అందించి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమములో 11 వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్, పొనగంటి కుమార్,కడెం జనార్ధన్,పొనగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన పనులకు కొటేషన్లకు ఆహ్వానం

**ఇల్లందకుంట,ఫిబ్రవరి 20, (మనవార్త ప్రతినిధి):**ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ఈఓ సుధాకర్ తెలిపారు. పందిళ్లు, క్యూలైన్లు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టమ్, ఎస్ఈడీ టీవీలు, అన్నదాన సామగ్రి, పెయింటింగ్ వంటి పనులకు ఆసక్తి గలవారు రూ.500 చెల్లించి ఈ నెల 24న ఉదయం 11 గంటలలోపు కొటేషన్లు సమర్పించాలని తెలిపారు.అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు సీల్డ్ కోటేశన్లను విప్పడం జరుగుతుందని తెలిపారు.

## నిబంధనలు పాటించని అవని, ప్రతిభ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

**– ఒకే కోడ్ తో పలు బ్రాంచీల నిర్వహణ...!**
**– పట్టించుకొని సంబంధిత అధికారులు...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 20, మనవార్త.**హనుమకొండ నడి ఒడ్డున ఉన్నటువంటి ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఇష్టా రాజ్యాంగ కొనసాగుతున్నాయి. విద్యాశాఖ అంతర్గత సహకారంతో అనుమతులు లేకపోయినా కళాశాలలు కొనసాగిస్తున్నారు. పూర్తి స్థాయిలో అనుమతులూ లేకపోయినా యమధర్జాగా కళాశాలలు నడుపుతున్నారానే ప్రచారం హనుమకొండలో జోరుగా సాగుతుంది. ఒకే అనుమతి తీసుకొని, ఒకే కోడ్ తో రెండు మూడు చోట్ల బ్రాంచీలు ఏర్పాటు చేసుకుని అడ్డగోలుగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటర్ మీడియట్ విద్యార్థులకు సంవత్సరానికి కాలేజీ ఫీజు, హాస్టల్ అకామిడీషన్ పేరుతో ఒక్కో విద్యార్థి వద్ద నాన్ ఏసీ సుమారు 90 వెల రూపాయలు, ఏసీ సౌకర్యం ఉంటే సుమారు 1 లక్ష రు. నుండి 1.లక్ష 20 వెల రూపాయలు వసూలు చేస్తున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఆవేదన తీవ్రంగా వ్యక్తం చేస్తున్నారు. ఇలా విద్యార్థుల వద్ద విద్య పేరుతో వ్యాపారం చేస్తూ లక్షల్లో జేబులు నింపుకుంటున్నారు. అయినప్పటికీ ప్రభుత్వ నిబంధనలతో పనిలేకుండా పూర్తి స్థాయిలో అనుమతులు తీసుకోకుండా కళాశాలలు నడిపించడం ఏంటని నగర ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యా వ్యవస్థను తమ అధీనంలోకి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న కళాశాలల యాజమాన్యాల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




## బెల్లం సహజ తీపి, ఆరోగ్యానికి మేలైన ప్రత్యామ్నాయం




**డెస్క్,** సంప్రదాయ తీపి పదార్థంగా బెల్లం ప్రాధాన్య బెల్లం తెలుగు వంటింట్లో శతాబ్దాలుగా వినియోగంలో ఉన్న సహజ తీపి పదార్థంగా గుర్తింపు పొందింది. చెరకు రసం లేదా తాటి రసం నుంచి తయారయ్యే బెల్లం గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ సంప్రదాయ పద్ధతుల్లో తయారు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. చక్కెరతో పోలిస్తే సహజంగా తయారవడం వల్ల బెల్లానికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొంటున్నారు. పోషక విలువలు బెల్లంలో ఐరన్, కాల్షియం, మగ్నీషియం వంటి ఖనిజాలు ఉండటంతో ఇది శరీరానికి కొంతమేర మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రక్తహీనత సమస్య తగ్గించడంలో బెల్లం ఉపకరిస్తుందని పేర్కొంటున్నారు. చలికాలంలో బెల్లం తీసుకోవడం శరీరానికి వెచ్చదనం ఇస్తుందని పెద్దలు చెబుతున్నారు. జీర్ణక్రియకు తోడ్పాటు భోజనం తర్వాత చిన్న ముక్క బెల్లం తినడం జీర్ణక్రియ మెరుగుపరచడంలో సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో కూడా ఇది కొంతమేర సహాయపడుతుందని పేర్కొంటున్నారు. అయితే ఇది కూడా తీపి పదార్థమే కాబట్టి పరిమితంగా తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పరిమిత వినియోగమే ఆరోగ్యానికి మేల బెల్లం సహజమైనదే అయినప్పటికీ అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా పరిమితంగా బెల్లం వినియోగిస్తే రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పులిహోర పులుపు రుచిలో సంప్రదాయ సుగంధం



**డెస్క్,** తెలుగు సంస్కృతిలో పులిహోర స్థానం పులిహోర తెలుగు రాష్ట్రాల్లో పండుగలు, శుభకార్యాలు, దేవాలయ ప్రసాదాల్లో తప్పనిసరిగా కనిపించే సంప్రదాయ వంటకంగా గుర్తింపు పొందింది. చింతపండు పులుపుతో తయారయ్యే ఈ అన్నం ప్రత్యేకమైన రుచిని కలిగిస్తుందని గృహిణులు చెబుతున్నారు. దేవాలయాల్లో ప్రసాదంగా ఇచ్చే పులిహోరకు ప్రత్యేకమైన సువాసన, రుచి ఉంటుందని భక్తులు పేర్కొంటున్నారు. తయారీ విధానం – రుచికి రహస్యం పులిహోర తయారీలో చింతపండు రసం, పసుపు, మిరపకాయలు, కరివేపాకు, శనగపప్పు, మినపప్పు వంటి పదార్థాలు ఉపయోగిస్తారని చెబుతున్నారు. వేడి అన్నంలో ఈ మిశ్రమాన్ని కలిపి కొంతసేపు ఉంచితే రుచి మరింత మెరుగవుతుందని పేర్కొంటున్నారు. కొందరు నువ్వుల పొడి, వేరుశనగలు కలిపి ప్రత్యేక రుచిని అందిస్తారని అంటున్నారు. ఆరోగ్య పరంగా గమనించాల్సిన అంశాలు పులిహోరలో చింతపండు ఉండటంతో జీర్ణక్రియకు మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే అధిక నూనె వినియోగం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు సూచిస్తున్నారు. ఉప్పు, మసాలాలు ఎక్కువగా కలిపితే సమస్యలు తలెత్తవచ్చని హెచ్చరిస్తున్నారు. పండుగల ఆనందానికి ప్రతీక పులిహోర కేవలం ఒక వంటకం మాత్రమే కాదు; అది ఒక సంప్రదాయం, ఒక జ్ఞాపకం అని పెద్దలు చెబుతున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి పులిహోర తినడం అనుబంధాన్ని పెంచుతుందని పేర్కొంటున్నారు. కాలం మారినా పులిహోర రుచి, ప్రాముఖ్యత మాత్రం తగ్గలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఫోన్‌పేలో సరికొత్త ఫీచర్ పిన్ లేకుండానే యూపీఐ లావాదేవీలు




**హైదరాబాద్** డిజిటల్ చెల్లింపుల రంగంలో వినియోగదారులకు మరింత సౌలభ్యం మరియు భద్రతను అందించడానికి ఫోన్‌పే కొత్తగా 'బయోమెట్రిక్ అథెంటికేషన్' ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఇప్పుడు వినియోగదారులు యూపీఐ లావాదేవీల కోసం ప్రతిసారీ పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండా, ఫింగర్‌ప్రింట్ లేదా ఫేస్ లాక్ ద్వారా సులభంగా, వేగంగా లావాదేవీలు పూర్తి చేయవచ్చు. ఈ సదుపాయం ప్రాథమికంగా రూ. 5,000 వరకు చేసే లావాదేవీలకు వర్తించనుంది.ఫోన్‌పే యాప్‌లో ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవడానికి వినియోగదారులు ముందుగా ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లి, 'మేనేజ్ పేమెంట్స్' ఆప్షన్‌లోని 'బయోమెట్రిక్ పే' ఐకాన్‌ను ఎనేబుల్ చేసుకోవాలి. ఇది చిన్న చిన్న లావాదేవీలను వేగంగా, సురక్షితంగా పూర్తి చేయడానికి సహాయపడుతుంది.సాంకేతిక నిపుణుల ప్రకారం, పిన్ మాత్రమే ఆధారపడకుండా బయోమెట్రిక్ అథెంటికేషన్‌ను జోడించడం ద్వారా మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చు. ప్రస్తుతం నిబంధనల ప్రకారం రూ. 5,000 లోపు లావాదేవీలకే ఈ సౌకర్యం వర్తించనుంది, ఆ మొత్తానికి పైగా లావాదేవీలకు ఇప్పటిలాగే యూపీఐ పిన్ తప్పనిసరి అవుతుంది. ఫోన్‌పే ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులకు సురక్షిత, సులభమైన, మరియు సమయాన్ని ఆదా చేసే చెల్లింపు అనుభవాన్ని అందించడానికి ప్రయత్నిస్తోంది.

## మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు




**హైదరాబాద్** అమెరికా మరియు ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంతో శుక్రవారం భారతదేశంలో బంగారం, వెండి ధరల్లో మళ్లీ పెరుగుదల నమోదు అయింది. అంతర్జాతీయ మార్కెట్లు ప్రభావితమవుతూనే, ఇండియాలో కూడా పెరుగుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఎమ్‌సీఎక్స్‌లో 10 గ్రాముల గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ. 1,53,000 మార్క్ వద్ద నిలిచినట్లు నమోదు అయ్యింది. సిల్వర్ ఫ్యూచర్స్ ధర కూడా స్వల్పంగా పెరిగి రూ. 2,43,000కు చేరింది. అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం స్పాట్ ధర 5,010 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అయితే, డాలర్ బలంగా ఉండటం వల్ల లోహాల ధరల పెరుగుదల మధ్యస్థాయి పరిమితిలోనే ఉంది అని మార్కెట్ వర్గాలు చెబుతున్నారు. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర ప్రస్తుతం రూ. 1,56,170, 22 క్యారెట్ బంగారం ధర రూ. 1,43,150గా ఉంది. కిలో వెండి ధర రూ. 2.7 లక్షల వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ బంగారం ధర రూ. 1,57,310గా, ముంబైలో రూ. 1,56,170గా నమోదయ్యింది. ఈ రెండు నగరాల్లో వెండి రేట్లు కూడా రూ. 2.7 లక్షల వద్ద నిలిచాయి. ఈ సమాచారం పాఠకులకు అవగాహన కోసం మాత్రమే ఇవ్వబడింది; బంగారం, వెండి ధరలు పరిస్థితులకు అనుగుణంగా మారుతూనే ఉంటాయి.

## ఇండియాలో కార్యకలాపాలు విస్తరిస్తున్న ఓపెన్‌ఏఐ




**బెంగళూరు** ప్రపంచ కృత్రిమ మేధస్సు రంగంలో ప్రముఖ సంస్థ ఓపెన్‌ఏఐ భారత్‌లో తన కార్యకలాపాలను వేగంగా విస్తరించబోతోంది. ఈ ఏడాది చివరి నాటికి సంస్థ బెంగళూరులో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించనుందని అధికారికంగా ప్రకటించింది. సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ వివరించినట్లు, భారత్‌లో కృత్రిమ మేధస్సు వినియోగం, ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణుల లభ్యత, ప్రభుత్వ మద్దతు వంటి కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. భారత్ ఇప్పటికే కృత్రిమ మేధస్సు స్వీకరణలో ముందంజలో ఉందని, దేశంలోని స్వదేశీ సాంకేతిక ప్రతిభ, కృత్రిమ మేధస్సు ద్వారా సాధ్యమయ్యే మార్పులపై ఉన్న ఆశావాదం, అలాగే ప్రభుత్వ మద్దతు కలిపి భారత్‌ను గ్లోబల్ కృత్రిమ మేధస్సు భవిష్యత్తును రూపొందించే శక్తివంతమైన దేశంగా నిలబెడుతున్నాయని ఆల్ట్‌మన్ చెప్పారు. ఓపెన్‌ఏఐ కార్యక్రమం ద్వారా భారతదేశంలో కృత్రిమ మేధస్సు నిర్మించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, స్థానిక భాగస్వామ్యాలను అభివృద్ధి చేస్తూ, దేశీయ టెక్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యాలయం ప్రారంభంతో భారత యువ సాంకేతిక నిపుణులు, పరిశోధకులు, కృత్రిమ మేధస్సు అభివృద్ధి రంగంలో తాము కలిగిన ప్రతిభను ప్రపంచ స్థాయిలో చూపించడానికి పెద్ద అవకాశాన్ని పొందనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మార్కెట్లకు లాభాల కళ..




**హైదరాబాద్** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిసాయి. పీఎస్‌యూ బ్యాంకులు, మెటల్ రంగ షేర్లలో బలమైన కొనుగోళ్లు జరగడం వలన సూచీలు రాణించాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 316 పాయింట్లు లాభపడి 82,814 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 116 పాయింట్లు పెరిగి 25,571 వద్ద ముగిసింది. రంగాల వారీగా చూస్తే ఐటీ, మీడియా మినహా మిగిలినవన్నీ లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ సూచీ 0.98 శాతం నష్టపోయగా, పీఎస్‌యూ బ్యాంకింగ్ సూచీ 1.68 శాతం, మెటల్ సూచీ 1.25 శాతం చొప్పున లాభపడ్డాయి. పవర్, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్‌ఎంసీజీ స్టాక్స్‌లో కూడా కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, మార్కెట్ బ్రెడ్థ్ ప్రతికూలంగా ఉండి, 2,043 షేర్లు లాభపడగా 2,511 షేర్లు నష్టాల్లో ముగిశాయి. రోజు ప్రారంభంలో ఒడుదొడుకులకు లోనైనప్పటికీ, తక్కువ స్థాయిల వద్ద నాణ్యమైన షేర్లను కొనుగోలు చేసేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపడం వలన మార్కెట్లు పుంజుకున్నాయని విశ్లేషకులు తెలిపారు. అమెరికా–ఇరాన్ మధ్య భౌగోళిక ఉద్రిక్తతలు, మిశ్రమ అంతర్జాతీయ సంకేతాల కారణంగా సమీప భవిష్యత్తులో మార్కెట్ కొంత రేంజ్–బౌండ్‌లోనే ఉండవచ్చని వారు అంచనా వేస్తున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 0.02 శాతం బలపడి 90.99 వద్ద ముగిసింది. బ్యాంక్ నిఫ్టీ కీలకమైన 61,200 స్థాయి పైన ముగియడం సానుకూల సంకేతమని, 61,000 స్థాయి కీలక మద్దతుగా, 61,350–61,400 స్థాయి తక్షణ నిరోధకంగా పనిచేయవచ్చని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు.

# ‘టాక్సిక్’ టీజర్ వచ్చేసింది



**హైదరాబాద్** రాకింగ్ స్టార్ యశ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘టాక్సిక్’ టీజర్ విడుదలై సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టిస్తోంది. ‘కేజీఎఫ్’ చిత్రాల తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా వచ్చిన టీజర్ ఆ అంచనాలను మరింత పెంచింది. సుమారు ఒక నిమిషం యాభై ఐదు సెకన్ల నిడివి గల ఈ టీజర్ మొత్తం యాక్షన్ సన్నివేశాలతో నిండిపోయింది. భారీ విధ్వంసం, తీవ్ర హింసాత్మక దృశ్యాలు, రఫ్ అండ్ రగ్డ్ లుక్‌తో యశ్ ‘రాయ’ అనే డార్క్ పాత్రలో కనిపిస్తూ శక్తివంతమైన తెర ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. “అందరితో విరోధం పెట్టుకొని బతకలేవుడ పట్టుదల వదిలేయ్” అనే సంభాషణ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. టీజర్ విడుదలైన వెంటనే హ్యాష్‌ట్యాగ్ యశ్ పదొమ్మిదో చిత్రం సామాజిక మాధ్యమాల్లో ప్రముఖంగా మారింది. దృశ్య మాధ్యమ వేదికల్లో ఈ వీడియో వేగంగా వీక్షణలు సాధిస్తోంది. రెట్రో శైలిలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కథా రూపకల్పనలో యశ్ కూడా భాగస్వామ్యం అయ్యారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో ఒకేసారి విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ‘కేజీఎఫ్’ తర్వాత మరోసారి తన భీకర రూపంతో ప్రేక్షకులను అలరించేందుకు యశ్ సిద్ధమవుతున్నారని అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ‘హే బల్‌వంత్’ సినిమా ఎలా ఉందంటే!




**హైదరాబాద్** విభిన్నమైన కథలను ఎంచుకుంటూ చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సుహాస్ నటించిన తాజా చిత్రం ‘హే బల్‌వంత్ ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గతంలో వచ్చిన ‘కలర్ ఫోటో’, ‘రైటర్ పద్మభూషణ్’ చిత్రాల తర్వాత విడుదలైన ఈ సినిమా సెన్సార్ అభ్యంతరాల కారణంగా పేరు మార్పుతో ప్రదర్శనకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుందో చూద్దాం. కథ విషయానికి వస్తే కృష్ణగా సుహాస్ మధ్యతరగతి యువకుడి పాత్రలో కనిపిస్తాడు. చిన్నప్పటి నుంచి తండ్రి చేసే వ్యాపారాన్ని తన చేతుల్లోకి తీసుకుని అభివృద్ధి చేయాలనే ఆశతో పెరుగుతాడు. కృష్ణ తండ్రి రావు బల్వంత్ పాత్రలో వి.కె. నరేష్ నటించారు. ఆయన ఒక వసతి గృహాన్ని నిర్వహిస్తుంటాడు. ఓసారి గుండెపోటు రావడంతో వైద్యుడు ఒత్తిడికి దూరంగా ఉండమని సూచిస్తాడు. దీంతో తండ్రి చేస్తున్న పని అసలు స్వరూపం తెలియకుండానే దాన్ని లాభాల దారిలో నడిపించాలని కృష్ణ నిర్ణయించుకుంటాడు. కానీ అక్కడికి వెళ్లిన తర్వాత అది వసతి గృహం అని తెలుసుకుని ఆశ్చర్యానికి గురవుతాడు. ఈ పరిణామాల్లో మిత్రగా శివానీ నాగారం పాత్ర ఎలా మలుపుతిప్పుతుంది, రావు బల్వంత్ ఆ వృత్తిని ఎందుకు ప్రారంభించాడు అనేదే మిగతా కథ. కథనం పరంగా చూస్తే సాహసోపేతమైన ఆలోచనతో రూపొందిన ఈ చిత్రం ప్రారంభంలోనే తన స్వభావాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. కథతో అనుసంధానం అయితే సినిమా మొత్తం ఆసక్తికరంగా అనిపిస్తుంది. వ్యాపారం చుట్టూ తిరిగే ఈ కథలో హాస్యాన్ని సమర్థంగా మేళవించారు. ముఖ్యంగా తొలి భాగం మొత్తం నవ్వులతో నిండిపోయింది. ఎక్కడా విరామం లేకుండా సన్నివేశాలు సాగుతాయి. సుదర్శన్ కనిపించే దృశ్యాలు ప్రేక్షకులను విపరీతంగా అలరిస్తాయి. మొత్తంగా చూస్తే వినోదంతో పాటు భావోద్వేగాలను కలగలిపిన కుటుంబ కథా చిత్రం ‘హే బల్‌వంత్’. కొత్త తరహా కథలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా మంచి అనుభూతిని అందించే అవకాశం ఉంది.

# భారత్ సెమీస్‌కు చేరదు పాక్ మాజీ ప్లేయర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్** టీ20 ప్రపంచ కప్ 2026లో టీమిండియా సెమీస్ ఫైనల్‌కు చేరే అవకాశం లేనని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహమ్మద్ ఆమిర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సూపర్-8లో భాగంగా రేపటి నుంచి జరగనున్న మ్యాచ్‌లలో ఎనిమిది జట్లు టైటిల్ కోసం తగినంత శ్రమ చేస్తున్నారు. పాకిస్థాన్ న్యూస్ చానెల్ డిబెట్లో మాట్లాడిన ఆమిర్.. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో తప్ప, లీగ్ దశలో ప్రతి మ్యాచ్‌లోనూ టీమిండియా బ్యాటింగ్ లైనప్ కుప్పకూలిందని, అందుకే ఈ జట్టు సెమీస్ చేరే అవకాశాలు తక్కువ అని పేర్కొన్నారు. మరోవైపు దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు అద్భుతంగా ఆడుతున్నాయని, ఏ జట్టునైనా ఓడించగల సత్తా ఆ జట్లకు ఉందని చెప్పారు. అయితే ఇతర ప్యానెలిస్టులు టీమిండియా సెమీస్ చేరే అవకాశం ఉందని, పాక్, భారత్ మ్యాచ్‌ను సెమీస్‌లో ఆసక్తికరంగా చూడవలసిందని, టీమిండియా, దక్షిణాఫ్రికా జట్లు సెమీఫైనల్‌కు చేరుతాయని అభిప్రాయాలు తెలిపారు. 2009లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన పాక్ జట్టులో సభ్యుడిగా ఉన్న ఆమిర్, రిటైర్ అయిన తర్వాత కూడా మీడియా ముందుకు వచ్చి తరచూ భారత్‌పై తన అక్కసును వ్యక్తం చేస్తున్నాడు. ఆయన వ్యాఖ్యలపై టీమిండియా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ఎడిషన్‌లో అమెరికా చేతిలో ఓడి లీగ్ దశలోనే ఇంటిబాట పడిన విషయం గుర్తు చేసుకొని, తన జట్టు గురించి ఆలోచించాలని, భారత్ మినహాయించి మరెవరూ ఆమిర్ మాటలపై ఊరుకోవద్దని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# మా ప్రభుత్వం కారణంగా మేం నవ్వులపాలయ్యాం..




**హైదరాబాద్** టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నీలో బంగ్లాదేశ్ జట్టును అంతర్జాతీయ క్రికెట్ మండలి తప్పించిన ఘటనపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అస్రాఫుల్ హక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భద్రతా కారణాలను సాకుగా చూపుతూ భారత్‌లో మ్యాచ్‌లు ఆడబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు స్పష్టం చేయడంతో అంతర్జాతీయ క్రికెట్ మండలి ఈ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ మాటలకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు అమీనుల్ ఇస్లామ్ ప్రభావితమయ్యారని ఆరోపించారు. ఒక క్రికెట్ పరిపాలకుడిగా తాను నిబద్ధత, నిజాయితీని విశ్వసిస్తానని పేర్కొన్న ఆయన అమీనుల్ ఇస్లామ్ అమాయకుడని, నఖ్వీ వలలో పడ్డారని వ్యాఖ్యానించారు. నఖ్వీ ఒత్తిడికి లోనై తీసుకున్న నిర్ణయం వల్ల దేశానికి ప్రయోజనం కలగలేదని అన్నారు. ప్రపంచ కప్ వివాదం సమయంలో మా ప్రభుత్వం భారత్‌కు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలకు సరైన కారణాలు లేవని విమర్శించారు. బంగ్లాదేశ్ క్రికెట్‌కు భారత నిర్వాహకుల మద్దతు ఎంతో అవసరమని స్పష్టం చేస్తూ గతంలో జగన్మోహన్ దాల్మియా కాలంలో తమ దేశానికి గౌరవం, గుర్తింపు లభించేదని గుర్తుచేశారు. ప్రస్తుతం కొంతమంది వ్యక్తుల నిర్ణయాలు మరియు ప్రభుత్వ చర్యల కారణంగా బంగ్లాదేశ్ క్రికెట్ ప్రపంచ వేదికపై నవ్వులపాలైందని సయ్యద్ అస్రాఫుల్ హక్ ఆవేదన వ్యక్తం చేశారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com